19వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 04 ఏప్రిల్ 2025 పేజీలు : 8

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 3 : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను కరీంనగర్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అమరుడు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసి అమరుడైన దొడ్డి కొమురయ్య భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, కొంకటి లక్ష్మీ నారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్, రాంబా బు నాయక్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ఆలోచన విధానమే ప్రభుత్వ పథకాలు



చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 3: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ జై బాపు .. జై భీమ్.. జై సంవిధాన్ యాత్రలో భాగంగా రాయికల్ పట్టణంలోని 1,8 వార్డులలో రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి అహింసయుత స్థాపించిన మహాత్మా గాంధీ బాపూజీ అని,నిరుపేద వర్గాల హక్కుల హక్కుల కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి అమలుకు తీసుకువచ్చారని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయబడాలంటే అది బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆలోచన విధానమైన అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు కలిగిన నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టి ప్రజలకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. పేదలు,ధనికులు అనే తేడా లేకుండా సన్న బియ్యం పంపిణీ చేయడం విప్లవాత్మక మార్పు అని అందరూ ఒక్కటేననే భావంతో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేయడం ప్రజాపాలన ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. త్వరలోనే ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టుతుందన్నారు. ప్రజల ఆలోచన విధానానికి అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారని అన్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇస్తున్న అన్ని సరుకుల పంపిణీని బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఎత్తివేసి దొడ్డు బియ్యం మాత్రమే పంపిణీ చేసి పేదల పట్ల పక్షపాత వైఖరి ధోరణి అవలంబించిందని విమర్శించారు.త్రాగునీటి కష్టాలు తీర్చేందుకు జగిత్యాల నియోజకవర్గానికి సిపిడబ్ల్యూ పథకం ద్వారా 15 కోట్ల నిధులను మంజూరు కాగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. రాయికల్ పెద్ద చెరువు,ఇంద్ర నగర్ కాలనీలో బావులు త్రవ్వి వాటర్ ట్యాంకర్లకు నీటి సరఫరా,నూతన రహదారులు ఏర్పాటు చేసినట్లు వివరించారు.రాజ్యాంగాన్ని గౌరవించడం మనందరి నిబద్ధత అని -2లో

## పేదల ఆకలి తీర్చింది నాడు ఎన్టీఆర్..
## నేడు రేవంత్ రెడ్డి



**-ప్రజా పాలన దరఖాస్తుల ఆధారంగా కొత్త రేషన్ కార్డులు**
**-సన్నవడ్లకు బోనస్.. రేషన్ షాపుల్లో సన్న బియ్యం..**
**-దేశంలోనే చారిత్రాత్మకం దశలవారీగా ఇచ్చిన**
**-హామీలన్నీ తీర్చుతాం..**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.**

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 3 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని ఓదెల మండల కేంద్రం లో కొలనూరు గ్రామం లో ఉన్న రేషన్ దుకాణలల్లో గురువారం రోజున స్థానిక నాయకులతో కలిసి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విజయ రమ ణారావు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ...నాడు -2లో

### మాదకద్రవ్య వ్యతిరేక
## అవగాహన కార్యక్రమం





చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 3 : తెలంగాణ యాంటీ నారోటిక్ బ్యూరో డైరెక్టర్ సూచనల మేరకు జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకూడురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మాదకద్రవ్య వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యాంటీ నారోటిక్ బ్యూరో డిఎస్పీ, ఎస్, ఉపేందర్, ఇన్స్ పెక్టర్ కృష్ణ మూర్తిలు విద్యార్థులకు మాద కద్రవ్యాల దుష్పరిణా మాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలకు చెందిన విద్యార్థిని సమన్విని మాదకద్రవ్య వ్యతిరేక పోస్టర్ ను రూపొందించడం పట్ల అభినందించి, ఆర్ఎస్పీసి కరీంనగర్ ఆధ్వర్యంలో ప్రశంసపత్రం, నగదు పారితోషికం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె. రాము. సెక్టోరియల్ అధికారి రాజేష్, ప్రధానోపాధ్యాయురాలు ప్రశాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదాల నివారణకు
## పోలీసుల ప్రత్యేక చర్యలు

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.**
**-ట్రాఫిక్ నియంత్రణ భద్రత సామాగ్రి, బ్రీత్ అనలైజర్ పరికరాల అందజేత.**




చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 3 : రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో, ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీగా అమలుపర్చడానికి రాష్ట్ర డిజిపి కార్యాలయం నుంచి వచ్చిన ఆధునాతన పరికరాలు ఫ్లెక్సిబుల్ ఐరన్ బారికేడ్స్ , ట్రాఫిక్ కోన్స్,రిఫ్లెక్ట్ జాకెట్స్, బ్రీత్ అనలైసర్స్, ఎల్ఈడి బటన్స్, బొల్లార్డ్స్, రేడియం టేప్ రోలర్స్, డిజిటల్ వీడియో కెమెరాస్, ఫోల్డెడ్ బారికెట్స్, పరికరాలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో వివిద పోలీస్ స్టేషన్ల అదికారులకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీగా అమలు పరచడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు అధునాతన ట్రాఫిక్ పరికరాలను అందుబాటులోకి తేవడం జరిగిం దన్నారు. కాలానుగుణంగా 2లో

## ఆసియా పసిఫిక్ నేత్ర వైద్యుల సదస్సులో హాజరైన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 3 :** స్వతహాగా నేత్ర వైద్యులైన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గురువారం ఆసియా పసిఫిక్ నేత్ర వైద్యుల సదస్సులో పాల్గొన్నారు. ఏప్రిల్ నెల 3,4,5,6 తేదీలలో న్యూఢిల్లీ లోని యశోభూమిలో జరుగుతున్న ఈ ఆసియా పసిఫిక్ నేత్ర వైద్యుల సదస్సులో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొన్నారు. వారితో పాటు కోరుట్ల కు చెందిన నేత్ర వైద్యులు డాక్టర్ సంపత్ కుమార్ కూడా ఈ సదస్సులో పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఎన్నిక



**చురకలు విలేఖరి,జగిత్యాల, రూరల్ ఏప్రిల్ 3 :** ఏప్రిల్ మాసంలో జరగబోయే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ & డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్లుగా నక్క విజయ్ కుమార్. పేటా భాస్కర్ బొల్లి శేఖర్. బెజ్జంకి సతీష్. బంగారు దీపక్. లను ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులను. కో కన్వీనర్ లను కార్యదర్శులను కమిటీ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా నియమించి వారి జాబితాలను జిల్లా అధికారికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మేడిపల్లి మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జల రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు నక్క సతీష్ మేడిపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ధోనిపాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల ప్రత్యేక చర్యలు

**మొదటి పేజీ తరువాయి....** పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి , ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరడానికి మరియు ట్రాఫిక్, పోలీస్ సిబ్బంది ఎఫెక్టివ్ గా విధులు నిర్వహించడానికి ఈ ట్రాఫిక్ పరికరాలు ఎంతగానో ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. రోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ ఎన్ఫోర్స్మెంట్ చేయడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. అదే విదంగా బందోబస్తు సమయంలో ఫ్లెక్సబుల్ ఐరన్ బారికేడ్స్ ఎంత ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, డిఎస్పిలు రఘు చంధర్, రాముల, రంగారెడ్డి, డిసిఆర్బీ, ఎస్బి, సీసీఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్అలీఖాన్, శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం

### -కాంగ్రెస్ నేత దుద్దిల్ల శీను బాబు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 3.** అంబేద్కర్ రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాలి అని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ కాంగ్రెస్ నేత దుదిల్ల శీను బాబు అన్నారు. ఏఐసీసీ టీపీసీసీ మరియు శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వివిధ గ్రామాల్లో శీను బాబు విశ్వతంగా పర్యటించారు. గురువారం రాత్రి కమాన్ పూర్ మండలం సిద్ది పల్లె గ్రామాల లో శీను బాబు వీధిలో తిరుగుతూ విజయ్ బాబు జై భీమ్ జై సమిధన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించారు. అలాగే ప్రతి ఒక్కరూ జై బాబు జై భీమ్ జై సమిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రజా ఆలోచన విధానమే ప్రభుత్వ పథకాలు

**మొదటి పేజీ తరువాయి....** బీసీలకు 42% రిజర్వేషన్ హక్కు అందుతుందన్నారు.ప్రజాపాలన లో ప్రతి మహిళకు లబ్ది చేకూర్చటమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్యేయంగా పనిచేస్తుందని ఉచిత బస్సు, విద్యుత్తు,సబ్సిడీ సిలిండర్,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,సన్న బియ్యం వంటి పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ ఆలోచన చేసినప్పటికీ ఆచరణలో అమలుకు నోచుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు 500 మద్దతు ధర కల్పించి ఒక్క ఖరీఫ్ పంటకి 1200 కోట్ల ప్రోత్సహం రైతులకు అందించి నేడు నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ ఆలోచనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆచరణలో పెట్టారని హర్షం వ్యక్తం చేశారు. 2014 లో నేను ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న కూడా కరీంనగర్ మీటింగ్ లో అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి రాయికల్ బోర్నపల్లి వంతెన తీసుకురాగా కేసీఆర్ కేవలం నా పైన ఉన్న గౌరవంతో వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గోపి రాజిరెడ్డి , కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ , మహిళ అధ్యక్షురాలు తాటిపాముల మమత,మాజీ కౌన్సిలర్ మ్యాకల అనురాధ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కడకుంట్ల వర్షిని,సామల్ల లత,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాకీర్,మండల యూత్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, జిల్లా మైనార్టీ ఉప అధ్యక్షులు మున్ను , యూత్ పట్టణ అధ్యక్షులు బత్తిని నాగరాజు,మాజీ సర్పంచ్ ఎద్దండి భూమ రెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,గడ్డం గంగారెడ్డి, ఏద్దండి దివాకర్,పొన్నం శ్రీకాంత్,భూమా గౌడ్,కోల రవి,వాసం దిలీప్,ఆనందం,గోపాల్,నరేష్,రాకేష్ నాయక్,మసూద్, మోబిన్,ఖలీల్, రాజేష్, అశోక్,రాజీవ్,సాగర్, , నరసింహ రెడ్డి,జక్కుల రవి,రవి,కట్ల నర్సయ్య,రాజేష్,నాయకులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చింది నాడు ఎన్టీఆర్.. నేడు రేవంత్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి....** దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అధికారంలోకి వచ్చినప్పుడు రూ.2కే కిలో బియ్యాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చాడని, సీఎం రేవంత్ రెడ్డి దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యాన్ని అందిస్తూ మరో చరిత్ర సృష్టించాడని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం అని కొనియాడారు. సన్న బియ్యం వల్ల రాష్ట్రంలో ప్రభుత్వానికి అదనంగా 3 వేల కోట్ల రూపాయల భారం పడినప్పటికీ పేదల సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధతతో ప్రభుత్వం బరిస్తోందన్నారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా త్వరలోనే అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డులను అందించనున్నట్లు చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, కొత్త పింఛన్లు ఇవ్వకుండా ప్రజలను దగా చేసిందని అన్నారు. సన్న వడ్ల పంటలను ప్రోత్సహించేందుకు క్వింటాలకు రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోనే పెద్దపల్లి నియోజకవర్గంలో అత్యధికంగా సన్న వడ్లను పండిస్తున్నారని తెలిపారు. దశలవారీగా ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చుతామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు, రూ. 500 కే గ్యాస్, సన్న బియ్యం పంపిణీ, రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల వంటి స్కీములను అమలు చేస్తున్నామని చెప్పారు. అనంతరం 49.50 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న శ్రీకారం చుట్టారు.ఓదెల మండల కేంద్రంలో ఎస్సీ సబ్ ప్లాన్, ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్, ఎస్.డి.ఎఫ్ మరియు పలు గ్రాంట్ల ద్వారా నూతన సీసీ రోడ్ల నిర్మాణం అలాగే స్పెషల్ రిపైర్స్ స్కూల్ కిచెన్ షెడ్స్ మరియు హెల్త్ సెంటర్ నిర్మాణం కోసం మొత్తం ?49.50 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప,కాంగ్రెస్ పార్టీ ఓదెల మండల అధ్యక్షులు,మూల ప్రేమ సాగర్ రెడ్డి, సింగిల్ చైర్మన్అల్లా సుమన్ రెడ్డి,,గోపు నారాయణ రెడ్డి, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ రెడ్డి రజినీకాంత్, చికట్ల మండయ్య, బైరి రవి, ఢిల్లీ శెంకర్,, లు,ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులకు బంగారు పతకం

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 3 :** నేటి పోటీ ప్రపంచంలో కృతిమ మేధస్సు మెషిన్ లర్నింగ్కు చాలా క్రేజ్ ఉందని ఈ విషయాలను నేర్చుకునే వారికి చాలా ఉద్యోగాల అవకాశాలు ఉంటాయని మరియు సమాజంలో ఉన్నత స్థానంలో ఉండేందుకు ఉపకరిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థులు జోనల్ స్థాయి ఇన్ఫర్మేటిక్స్ ఒలంపియాడ్ లో బంగారు మరియు రజత పతకాలు సాధించిన సందర్భంగా ఏర్పాటుచేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు.ఈ



క్రమంలో ఇటీవల కాలంలో విద్యార్థులకు నిర్వహించినటుంటి జోనల్ స్థాయి ఇన్ఫర్మేటిక్స్ ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంట' ఇ. లిఖిత్ కుమార్, 8వ తరగతి, రజత పతకం మరియు ఇ. సుహాస్, 8వ తరగతి, బంగారు పతకం సాధించారని హార్షం వ్యక్తం చేశారు. అత్యుత్తమ ప్రదర్శనలు కనబర్చడమే కాకుండా బంగారు మరియు రజత పతకాలను సాధించడం, రాబోయేకాలంలో నిర్వమించబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. విజేతలుగా నిల్చిన విద్యార్థులకు పుష్పగుచ్చాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి శు భాకంక్షలను తెలియజేశారు.ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 3:** కొడిమ్యాల మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను గురువారం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి కొల్లాపురం రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేశారాన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తెలంగాణ కోసం పోరాడి రజాకర్ల తూటాలకు తొలి అమరవీరుడైన దొడ్డి కొమరయ్య ఆశయాలను తెలంగాణ ప్రజలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల రాజయ్య. గుండు రమేష్, లింగాల అజయ్, గుండు మహేష్, పెంట రామయ్య, కొత్తూరి ఆనందం, చిన్న రాములు, సురుగు శంకర్, గుండు లచ్చయ్య, లింగంపల్లి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులఎన్నిక

**చురకలు విలేఖరి, జగిత్యాల, రూరల్ ఏప్రిల్ 3:** ఏప్రిల్ మాసంలో జరగబోయే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్లుగా నక్క విజయ్ కుమార్. పేటా భాస్కర్ బొల్లి శేఖర్. బెజ్జంకి సతీష్. బంగారు దీపక్. లను ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులను. కో కన్వీనర్ లను కార్యదర్శులను కమిటీ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా నియమించి వారి జాబితాలను జిల్లా అధికారికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మేడిపల్లి మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జల రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు నక్క సతీష్ మేడిపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ధోనిపాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య పోరాట పటిమ అందరికి ఆదర్శం

**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, ఏప్రిల్ 3 :** దొడ్డి కొమురయ్య పోరాట పటిమ అందరికి ఆదర్శమని మాజీ జడ్పీ చైర్పర్సన్ తుల ఉమా అన్నారు .కురుమ సంఘం ఆధ్వర్యంలో గురు వారం తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి పురస్కరిం చుకొని పట్టణంలోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి ఉమ్మడి మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా రాజేందర్, కురుమ సంఘం నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడ్డి



కొమరయ్య తెలంగాణ పోరాట వీరుడని ఆయన జీవిత చరిత్ర పాఠ్య పుస్తకంలో చేర్పించాలని, పిల్లలకు ఆయన తెలంగాణ పోరాట ఆయన జీవిత చరిత్ర తెలుస్తుందని, ట్యాంక్ బండ్ ఆయన విగ్రహాన్నిఏర్పాటు చేయాలన్నారు. దొడ్డ కొమురయ్య పేరు యూనివర్సిటీకి పెట్టాలని, దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలకు ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘ గౌరవ అధ్యక్షులు కోట రమేష్ ,సంఘ అధ్యక్షులు కోట నడిపి సాయన్న, కోరే గంగాధర్, గడ్డం మల్లేష్, సంఘ కమిటీ నాయకులు కోట శ్రీనివాస్, కోట చిన్న నర్సింలు, కోట శివయ్య కోట కుమార్, ఎర్రోళ్ల హనుమాన్లు, గడ్డం చిన్న మల్లేష్, ఎల్లయ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రామ కథా శ్రవణం... ముక్తి దాయకం..

**-డాక్టర్ సంగన భట్ల నరసయ్య**

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...**

శ్రీ సీతా రామ కథా శ్రవణం ముక్తి దాయకమని,లబ్ధప్రతిష్ఠులైన సాహితీ వేత్త, చారిత్రక సాహిత్య పరిశోధకులు, సంస్కృతాంధ్ర భాషా పండితులు, ధర్మపురి శ్రీ లక్ష్మీ నర సింహ నాట్య మండలి అధ్యక్షులు, సంగీ తజ్ఞులు, పౌరాణిక నాటక నటులు, ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ ప్రాచ్య కళాశాల విశ్రాంత ప్రాచార్యులు డాక్టర్ సంగన భట్ల నరసయ్య ఉద్ఘాటించారు.



రామ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా క్షేత్రంలో గోదావరీ తీరాన వెలసిన రామాల యంలో, దేవాలయ వంశ పారంపర్య నిర్వాహకులు అర్చకులు తాదూరి రఘునాథ్ శర్మ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వరకు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమ నిర్వహణ సందర్భం గా గురువారం డాక్టర్ నరసయ్య ఆధ్యాత్మిక ప్రవచనం గావిస్తూ, రామాయణ విశేషాలను వివరించారు. క్రౌంచ పక్షుల మృతి కళ్ళారా చూసిన మహాకవి వాల్మీకి శోకం శ్లోకంగా, గ్రంథస్థ తొలి కావ్య రచనగా రూపు దిద్దుకున్న నేపథ్యాన్ని వివరించారు. ఉత్తర రామాయణం వాల్మీకి రాయలేదని ప్రక్షిప్తమని, ఉత్తర రామాయణ రచన అవాల్మీకమని సోదాహరణంగా వివరించారు. మానవ పరిణామ క్రమాన్ని తెలిపే మహా విష్ణువు అవతారాల గురించి వివరించారు. రామో విగ్రహవాన్ ధర్మః అంటూ మానవ ధర్మానికి ప్రతిరూపమై న రాముని గుణ గణాలను ఉదాత్త లక్షణాలను వివరించారు. ప్రధానంగా వాల్మీకి కృత రామాయణం, ఆధ్యాత్మ రామాయణం లలో పేర్కొన్న అంశాలను పరిచయం చేస్తూ, సరి పోలుస్తూ న భూతో న భవిష్యతిగా సోదాహరణంగా వివరించారు.కార్యక్రమంలో నిర్వహణ బాధ్యులు తాదూరి బాల కిష్టయ్య, బలరాం, బాల చందర్, రఘునాథ్, మోహన్, ఆశ్విత్, మహిళా మండలి సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు భాగస్వాము లైనారు.

# జగిత్యాల-కరీంనగర్ రహదారిని నాలుగు లైన్లుగా విస్తరించాలి

**-కేంద్రమంత్రి బండి సంజయ్ ను కోరిన హన్మాండ్ల జయశ్రీ**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 3 :** జగిత్యాల-కరీంనగర్ రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరించాలని మాజీ కౌన్సిలర్ హన్మాండ్ల జయశ్రీ కేంద్రమంత్రి బండి సంజయ్ ను కోరారు. గురువారం జగిత్యాల-కరీంనగర్ రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరించాలని



కోరుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ కు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగిత్యాల-కరీంనగర్ నేషనల్ హైవే 563 నాలుగు లైన్ల రహదారి జగిత్యాల, కరీంనగర్ పట్టణాలను కలుపుతూ ఉన్న అన్ని మండలాల ప్రజల దశాబ్దాల కల అని, రహదారిని విస్తరించాలని 2014లో గుర్తించినప్పటికి అప్పటి ఎంపి పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం బిజెపి కేంద్రంలోని అధికారంలో ఉండటం, మీరు బిజెపి ఎంపిగా గెలువడంతో ఇక్కడి ప్రజలందరు తమ కల నెరవేరుతుందని ఆశిస్తున్నారన్నారు. ప్రధానిగా మోడీ మూడోసారి బాధ్యతలు స్వీకరించిన అనంతరం 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రమాదకరంగా ఉన్న రోడ్లను గుర్తించారని, అందులో జగిత్యాల-కరీంనగర్ రోడ్డును గుర్తించినప్పటికి 100 రోజుల లోపు పనులు మొదలు పెట్టాలని భావించిన ఇప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడం బాధాకరమన్నారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టకపోవడంతో నిత్యం వేలాది వాహనాలతో రోడ్డు రద్దీ ఉండి. తరుచూగా ప్రమాదాలు జరుగుతున్నాయని, కేంద్రమంత్రిగా బాధ్యత తీసుకొని రోడ్డు విస్తరణకు సహకరించాలని కోరారు.

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన సాగర్

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 03 :** పట్టణంలోని శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లలిత అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ ఎనుగందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించగా మెట్పల్లి పట్టణంలోని మైత్రి టైలర్ నిర్వాహకుడు లిసంకురి సాగర్ కి సమాచారం తెలుపగ సాగర్ వెంటనే స్పందించి బ్లడ్ సెంటర్ కి



వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.5 రోజుల క్రితం సాగర్ ఎవరికైనా ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉంటే చెప్పమని ఏ సమయంలో అయిన సరే ఫోన్ చెయ్యమని ఉదయ్ కుమార్ కి చెప్పడం జరిగింది. ఈరోజు ఓ పాజిటివ్ రక్తం అవసరం అని ఫోన్ చెయ్యగానే వెంటనే స్పందించి రక్తం ఇవ్వడం జరిగింది. అత్యవసర సమయంలో వెంటనే స్పం దించి రక్తదానం చేసిన సాగర్ (మైత్రి టైలర్)లిని బ్లడ్ సెంటర్ సిబ్బంది, శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ - డా. రవి, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ సామాజిక సేవకుడు ప్రవీణ్ (ఎంఎ ఇంగ్లీష్),పేషెంట్ బంధు వులు, స్నేహితులు అభినందించారు.

# ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**-ఎన్నిసార్లు ఓడిన పార్టీని నమ్ముకొని ఉన్న నేత**

**-కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు**



**చురకలు విలేఖరి,బుగ్గారం,ఏప్రిల్,3 :** ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవి ఇవ్వాలని గురువారం రోజు ఒక ప్రకటనలో బుగ్గారం మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నగునూరి నర్సా గౌడ్ పేర్కొన్నారు. ఎస్సీ మాదిగ సామాజిక వర్గంలో మంత్రి పదవి రేసులో ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముందదుగులో ఉన్నట్లు వినిపిస్తున్న వార్తలు నిజం కావాలని తప్పకుండా ఆయనకు మంత్రి పదవి రావాలని అన్నారు ఇది పేద ప్రజల కోరిక అని అన్నారు. గత ఎన్నికల్లో రాజ్యాంగ బద్ధంగా గెలిచినప్పటికీ అప్పుడున్న అధికారుల తప్పిదం వల్ల ఓడిపోయారని అయినప్పటికీ మా నాయకుడు లక్ష్మణ్ కుమార్ ప్రజల మధ్యనే ఉండి సేవ చేశారని ఆయన చేసిన కృషిని గుర్తించి సీఎం రేవంత్ రెడ్డి వచ్చే క్యాబినెట్ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలని తెలిపారు.

# ఆస్తి పన్ను వసూళ్లలో మెట్‌పల్లి మున్సిపాలిటీకి ప్రశంసా పత్రం




**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, ఏప్రిల్ 03 :** ఆస్తి పన్ను వసూళ్లలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి 10 మున్సిపాలిటీలలో మెట్ పల్లి మున్సిపాలిటీకి అవార్డ్, ప్రశంసా పత్రం లభించింది. కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను వసూలు లో మెట్ పల్లి మున్సిపాలిటీ రూ 3.94 కోట్లకు గాను రూ 3.50 కోట్లు వసూలు చేసి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను హైదరాబాద్ లో జరిగిన సమావేశ కార్యక్రమంలో కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీదేవి చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మోహన్ వెల్లడించారు. ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా ఆస్తిపన్ను చెల్లించి మున్సిపల్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మోహన్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుల చేయూత



**చురకలు విలేకరి, ఎండపల్లి, ఏప్రిల్ 3 :** ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామానికి చెందిన బిట్టుకు తిరుపతి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా తల్లి కుటుంబ కలహాలతో పిల్లలకు దూరంగా ఉంటుందని తెలుసుకున్న మారేడుపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు తిరుపతి పిల్లలకు అండగా నిలిచారు. గురువారం తోటి ఉపాధ్యాయుల సహకారంతో రూ. 60వేల ఆర్థికసాయాన్ని అందించారు. పిల్లలకు రూ.7 వేల విలువ చేసే దుస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, స్వరూప, ఉపాధ్యాయులు అంజని కుమారి, శ్వేత, మామిడి సంతోష్, ధర్మేందర్, జోగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 3 :** రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా పోలాసలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానంలో ఉత్తర తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహాసంఘ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్.లత మాట్లాడుతూ వరి పంటను




ఏప్రిల్ మొదటి వారంలో కోత కోసుకునే విధంగా రైతులు ప్రణాళికలు రూపొందించుకుంటే మాకశాతం తగ్గించుకునే అవకాశం ఉందన్నారు. రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ, తమ ఉత్పత్తుల ఎగుమతికి ప్రాధాన్యతను పెంచుకోవాలన్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని పాటించి వరి, మొక్కజొన్న, పత్తి, నువ్వులు, సోయ, శనగలలో దిగుబడిని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డా. బాలరామ్, డా.శ్రీలత, డా.రాంప్రసాద్,డా. కె. శివకృష్ణ, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింహస్వామిని దర్శించుకున్న విద్యారణ్య భారతిస్వామి

**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 3 :** ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురి శ్రీలక్ష్మి నర్సింహస్వామివారిని గురు వారం అనంతపూర్కు చెందిన విరూపక్ష మఠం శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతిస్వామి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,అధికారులు ఆయన కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు .ఆయన స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, చైర్మన్ జక్కు రవీందర్ లు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతిస్వామికి స్వామివారి చిత్రపటాన్ని అందించి, శేషవస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్తలు బాదినేని వెంకటేష్, స్తంభంకాడి గణేష్, రాపర్తి సాయికిరణ్, ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాస చార్యులు, ముఖ్యఅర్చకులు రమణయ్య, అర్చకులు నంబి నర్సింహమూర్తి. చక్రపాణి వామనాచార్య, చక్రపాణి



కిరణ్, సీనియర్ అసిస్టెంట్ఆలువాల శ్రీనివాస్,సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన వివేకవర్ధిని వేదిక

**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 3 :** మూడు దశాబ్దాలుగా విద్యార్థుల ఉన్నతికి వారి భవిష్యత్తును తీర్చిదిద్దిన వివేకవర్ధిని స్కూల్ నేటికి ఒక వేదికగా సమున్నత స్థానం ఏర్పార్చుకుందని వివేకవర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ కైరం సత్యం అన్నారు.గురువారం రాయికల్ పట్టణ కేంద్రంలోని వివేకవర్ధిని ఉన్నత పాఠశాల 27 వ వార్షికోత్సవ వేడుక వివిఎస్ గార్డెన్లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ 27 సంవత్సరాల నిర్విరామ విద్యా బోధనలో ఓ గొప్ప మైలురాయిని సాధించిందన్నారు.




పాఠశాల తప్ప మరే ఇతర రంగాలకు వెళ్లకుండా ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదులుకొని బడుగు బలహీన నిరుపేద విద్యార్థులకు విద్యనందించారన్నారు. విద్యారంగ చరిత్రలో ఎందరో విద్యార్థులను ఉన్నత స్థానానికి చేర్చి నిత్య శ్రామికుడి వలె సాంకేతిక విద్యను అవలంబిస్తూ విద్యా బోధనలో తనదైన మూడు దశాబ్దాల మైలురాయిని అధి గమిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాయికల్ పట్టణ మండల ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలని పలువురు ప్రశంసించారు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, చదువుపై మక్కువను ఏర్పర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ఉన్నతికి గత కొన్ని సంవత్సరాలుగా విద్యా బోధన చేస్తున్న అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుందారపు శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, ఉపేందర్,విజయ్, మహేష్,రాము, వెంకటేష్,సఫి, పోషకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కుమరయ్య పోరాట స్ఫూర్తి ఆదర్శం

## -మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 3 :** దొడ్డి కుమరయ్య పోరాట స్ఫూర్తి ఆదర్శమని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు.దొడ్డి కొమురయ్య 90వ జయంతి సందర్భంగా విజయపురి కాలనీలోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ సాయుధ పోరాటంలో పాల్గొని అప్పటి పెట్టుబడి దారుల వర్గాలకు భూస్వామి వర్గాలకు వ్యతిరేకంగా రైతు కూలీలతో సంఘటితంగా ఉద్యమాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లిన గొప్ప నాయకుడు దొడ్డి కొమరయ్య అని



పేర్కొన్నారు. దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, సర్వాయి పాపన్న వీరంతా కూడా సంఘటితంగా ఉంటే మనం సాధించలేనిది ఏది ఉండదు అని తెలియజెప్పే విధంగా పెట్టుబడి వర్గాలకు వ్యతిరేకంగా భూస్వామ వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధులు దొడ్డి కొమరయ్య అని అన్నారు. అటువంటి దొడ్డి కొమరయ్యను మనం ఆదర్శంగా తీసుకోవాల న్నారు. ఆనాడు హైదరాబాద్ రాష్ట్ర విమోచనతోని ఒక విధంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బీజం పడిందని చెప్పక తప్పదన్నారు. హైదరాబాద్ రాష్ట్ర విమోచనం తదుపరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు కావడడం, చివరికి తెలంగాణ ఏర్పాటు తోని మన ప్రాంతం అంత అభివృద్ధి లో ముందుకు పోవడం జరుగుతుం దన్నారు. తెలంగాణ రాష్ట్రం సాదించుకోవడం జరిగిందో అన్నింటికి హైదరాబాద్ రాష్ట్ర విమోచనం సాయుధ పోరాటం సాయుధ పోరాట యోధులు దొడ్డి కొమరయ్య వారికి నివాళులర్పించి వారిని ఆదర్శంగా తీసుకొనే విధంగా విజయపురి ప్రాంతానికి చెందిన కురుమ సోదరులే గాని అందరూ కూడా వర్గం ఒక కులం అని కాకుండా అందరికీ ఆదర్శప్రాయుడు దొడ్డి కొమరయ్య అని తెలిపారు. వారిని ఆదర్శంగా తీసుకొని మనమంతా నిమ్న వర్గాలకు అండగా నిలబడే విదంగా ముందు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చెట్టే గంగాధర్, చెట్టే భార్గవ్, మహేందర్, రెడ్డి, గంగమల్లు, కొమురయ్యా, మల్లారెడ్డి, మహేశ్, అజయ్ జగిత్యాల జిల్లా యూత్ అధ్యక్షులు బీరం రాజేశ్, సేవదల్ విభాగం ముఖేష్ కన్నా, అభి, ప్రకాశ్, సందీప్ పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం



**చురకలు విలేకరి, మెట్పల్లి, ఏప్రిల్ 3 :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశానికే ఆదర్శమని టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి కరంచంద్ లు అన్నారు. గురువారం పట్టణంలోని పలు రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్రెడ్డి బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి పాటుపడుతూ రాష్ట్రంలో నిరుపేదలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, యామ రాజయ్య, సురభి అశోక్, కృష్ణమూర్తి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్‌లో ఆర్వో ప్లాంట్ ప్రారంభం



**చురకలు విలేకరి,మెట్ పల్లి, ఏప్రిల్ 3 :** మెట్ పల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గ్రేటర్ అట్లాంట తెలంగాణ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను గురువారం మండల విద్యాధికారి చంద్రశేఖర్ ప్రారంభించారు. ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన సొసైటీ డైరెక్టర్లు చంద్రశేఖర్ అల్లాటి, నవీన్ బత్తిని, చైర్మన్ నవీన్ ఉజ్జినిలకు ప్రధానోపాధ్యాయులు నారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్, రాచకొండ యాదగిరి, సాయికుమార్, ఉపాధ్యాయులు గణేష్, శివప్రసాద్, హరిప్రసాద్, భూమ, దామోదర్, లింబగిరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగుల నిరసన



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 3 :** కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న పెన్షన్ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గురువారం పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట విశ్రాంత ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2025 బడ్జెట్లో ప్రవేశపెట్టిన పెన్షనర్ల సవరణ బిల్లుతో పెన్షనర్లు, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందని, పెన్షనర్ల సవరణ బిల్లు కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిలుములు గంగారాం, ఎలుగందుల సుధాకర్, పురుషోత్తం, సాగర్, సైఫోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో రైతు మృతి

**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 3 :** జగిత్యాల రూరల్ మండలంలోని పొరండ్ల గ్రామానికి చెందిన దేవి చంద్రయ్య అనే రైతు గురువారం విద్యుత్ ఘాతంతో మృతి చెందారు. చంద్రయ్య తన వ్యవసాయ పనుల నిమిత్తం పోలానికి వెళ్తున్న క్రమంలో అప్పటికే విద్యుత్ తీగ తెగి పడి ఉండడంతో గమనించక పొలం గట్టుపై నడుస్తుండగా తీగ తగిలి విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**మాజీ మంత్రి పరామర్శ...**

విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన దేవి చంద్రయ్య పార్థివదేహానికి గురువారం జగిత్యాల ప్రధాన ఆస్పత్రిలో మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి నివాళులర్పించారు.మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు.

# సంక్షేమ పథకాల అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించండి

**-పాదయాత్రలకు సిద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపు**
**-బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 02 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో పాదయాత్ర లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ గ్రామ గ్రామాన తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించుతూ ముందుకు వెళ్లాలని అన్నారు. ఏఐసీసీ పీసీసీ ఆదేశాల మేరకు షెడ్యూల్ ప్రకారం పాదయాత్ర ఆయా గ్రామాల్లో చేపట్టే రోజు ఆగ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి అంబేద్కర్, గాంధీ విగ్రహాలు ఉంటే ఆ మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేయాలని అన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రతి గ్రామంలో ప్రారంభించాలని లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని అన్నారు అదే మాదిరిగా రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు చేసుకోవడానికి ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం పొడిగించినందున ఈ అవకాశాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు చెన్నిబాబు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శెట్టిపల్లి బాలయ్య మండే శ్రీనివాస్ యాదవ్, మేడిపల్లి రవీందర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ మల్లారెడ్డి, బండారి బాల్ రెడ్డి, బానోతు రాజు నాయక్ , గంట బుచ్చా గౌడ్ లక్ష్మణ్ , అనవేని రవి , అంజిరెడ్డి, సాయి ప్రేమ్ , మామిండ్ల కిషన్ , సిరిపురం నరేందర్ , అందే సతీష్, నవీన్ నాయక్, బూమ్ రెడ్డి , మూర్తి వెంకటేష్ శ్రీకాంత్ రెడ్డి , రామ్ సింగ్ , తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పరివారా ఆధ్వర్యంలో నగదు బియ్యం అందజేత

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 3 :** అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ.ఆధ్వర్యంలో రామగుండం మండలం, గ్రామం లింగాపూర్ లో నివసిస్తున్న నిరుపేద ఒంటరి మహిళ మోతుకూరి శ్యామల కు 25 కిలో రైస్ బ్యాగ్ మరియు సుమారు ?2500/- విలువైన కిరాణా సరుకులు అంద జేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమం అమ్మ పరివార్ దాత అఖిలేష్ ఆర్థిక సహకారంతో నిర్వహించబడింది. అదే విధంగా, ప్రతి నెలా క్రమంగా ఈ సహాయం అందించనున్నట్లు అమ్మ పరివార్ నిర్వాహకులు తెలియజేశారు. మోతుకూరి శ్యామల భర్త మరణించగా, ఆమె ఇద్దరు పిల్లలతో కూలిపని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న అమ్మ పరివార్ నిర్వాహకులు నాగరాజు మరియు టీమ్ ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ పరివార్ నిర్వాహకులు నాగరాజు, ఎండి



మసూద్, కరణ్, తోట మంగ పాల్గొన్నారు.

# ప్రకృతిని పరిరక్షించడమే నిజమైన రాష్ట్ర అభివృద్ధి

**-అభివృద్ధి పేరుతో అడవులను నరకడం సరికాదు**
**-పోలాడి రామారావు**



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 03 :** హైద్రాబాదు సెంట్రల్ గా యూనివర్సిటీ లోని 400 ఎకరాలలో ఉన్న ఆహ్లాదకరం కలిగించే అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి పేరుతో చెట్లను నరికి వెయాలనే ప్రయత్నాన్ని పాలకులు వెంటనే విరమించుకోవాలని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. అభివృద్ధి కోసం అడవులను నరకొద్దని, వృక్ష సంపద నాశనమైతే భవిష్యత్ తరాలకు జీవనం ప్రమాదంలో పడుతుందని, సెంట్రల్ యూనివర్సిటీ భూములలోని చెట్లను నరకవద్దని, వృక్ష సంపద కాపాడాలనే న్యాయమైన డిమాండ్ తో ప్రజాస్వామికంగా విద్యార్థులు ఆందోళన చేస్తుంటే అరెస్టులు చేయడం సరికాదని , అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేసి ప్రభుత్వం హుందాగా వ్యవహరించాలని పోలాడి రామారావు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములను, విశ్వవిద్యాలయాల భూములను పరిరక్షించాల్సిన ప్రభుత్వమే వాటిని తెగనమ్మాలని చూడటం చూస్తే కంచే చేను మేసిన చందంగా ఉందని రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. వృక్ష సంపద నాషనమైతే భవిష్యత్ తరాల మనుగడకే ప్రమాదమని, అభివృద్ధి పేరుతో ఊహించని స్థాయిలో వృక్షాలను నరికి వేయడం హేయమైన చర్య అని, అర్థవంతమైన అభివృద్ధి చేయాలంటే ప్రకృతిని రక్షించడం తప్పని సరన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి భవిష్యత్ విద్యార్థుల ప్రయోజనాలకు, యూనివర్సిటీ లో పరిశోధనల అభివృద్ధికి, నాణ్యమైన ప్రయోగశాలల నిర్మాణానికి ఉపయోగ పడే భూములను వేలం వేసే పద్ధతులను విడనాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవరాశులను నాశనం చేసే కుట్రలను తిప్పికొట్టాలని. ప్రభుత్వ దమన కాండనపై ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని గురువారం మీడియా ద్వారా పోలాడి రామారావు పిలుపునిచ్చారు.

# మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడులు

**-10 లీటర్ల నాటుసారా స్వాధీనం,(200) లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్03 :** వీణవంక మండల పరిధి లోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో గురు వారం కరీంనగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కె. నాగేశ్వరరావు, టాస్క్ ఫోర్స్ ,సి.ఐ ఆధ్వర్యంలో వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో దాడులు నిర్వహించగా లోకిని పోచయ్య అనే వ్యక్తి వద్ద 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని,నాటుసారా తయారీ కొరకు ఉపయోగించే (200)లీటర్ల బెల్లం పానకం, తయారీ సామాగ్రి ధ్వంసం చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ తెలిపారు. వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం నాటు సారాను నిషేధించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ నిషేధిత కార్యకలాపాలు చేస్తే సహించలేదన్నారు. ఈ దాడుల్లోహెడ్ కానిస్టేబుల్ మోసిన్,కానిస్టేబుళ్లు కుమార్‌యాదవ్,కమలాకర్, సంతోష్ సాయి,కాసింబి పాల్గొన్నారు.

# రిటైర్డ్ జవానుకు బిజెపి నాయకుల ఘన సన్మానం

**-భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 02 :** భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం రిటైర్డ్ జవాన్ కు ఘన సన్మానం చేశారు. నారాయణపూర్ గ్రామానికి చెందిన పంతంగి రవి కుమార్ దేశ సేవలో 20 సంవత్సరాలు ఆర్మీలో సేవలందించి ఉద్యోగ విరమణ అనంతరం నారాయణపురంకు వచ్చిన సైనికుడిని భారతీయ జనతా పార్టీమండల శాఖ అభినందించారు. దేశ సేవలో రవి ని ఆదర్శంగా తీసుకుని ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాల యువకులు దేశ సేవలో సైనికుడిగా చేరాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో చందుపట్ల లక్ష్మారెడ్డి మంతుర్తి శ్రీను ఉడు గుల యాదగిరి బొమ్మాడి స్వామి వంగల రాజు నంది నరేష్ దాసరి గణేష్ కృష్ణ హరి మానుక కుమార్ శ్రీశైలం కిరణ్ నాయక్ మధు సాగర్ దేవయ్య తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛధనం పచ్చదనంపై సాంస్కృతిక సారధుల కళా ప్రదర్శన



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 03 :** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యములో ఎల్లారెడ్డిపేట మండలం బాకూరుపల్లి తండా గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డీ కళా బృందం కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది. మానవజాతి మనుగడకు మూలం చెట్లు పచ్చదనం ఎక్కడ ఉంటుందో అక్కడ ప్రజలు సుఖ సంతోషంగా ఉంటారు చెడు గాలిని పీల్చుకొని మనకు ప్రాణ వాయువును అందించే పచ్చని చెట్లు ప్రతీ ఒక్కరూ ఇంటి ముందర పెంచుకోవాలని ప్లాస్టిక్ కవర్లను వాడకం ఆరోగ్యానికి హానికరమని బట్ట సంచులు వాడుకొని ప్లాస్టిక్ మహమ్మారిని మన సిరిసిల్లా జిల్లా నుండి తరిమి వేయాలని అలాగే మన ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగాఉంచుకోవాలని స్వచ్ఛత పాటించి ఈగలు దోమలు వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్లాస్టిక్ నిషేధం పచ్చదనం స్వచ్ఛ ధనం పై గ్రామ ప్రజలకు పాటల ద్వార అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో సాంస్కృతిక సారథి టీమ్ లీడర్ ఎడమల శ్రీదర్ రెడ్డి కళాకారులు శ్రీరాముల రామచంద్రం ,గడ్డం శ్రీనివాస్,గుగ్గిల్ల పర్ష రాములు,వంతడుపుల గణేశ్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 3 :** హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని నైస్ హాస్పిటల్ లో నెల రోజులకు పైగా చికిత్స పొందుతున్న రామగిరి తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క - కొమురయ్యగౌడ్ కుమారుడు మహేష్ కూతురుని ఐటి శాఖమాత్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పరామర్శించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను ఆరా తీశారు. మెరుగైనా వైద్యం అందించాలని సూచించారు. వారితో పాటుగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలకు ఏర్పాటు చేయించండి

**-మున్సిపల్ కార్పొరేషన్ ఎస్,ఇ, ఈ ఈ, కి, వినతి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 3 :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం చేపడుతున్న మహనీయుల జయంతోత్సవాలను విజయవంతం చేయవలసిందిగా ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి చేశారు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని గోదావరిఖని పట్టణంలో ఏప్రిల్ 5న దివంగత భారత మాజీ ఉప ప్రధాని, జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిబాపూలే జయంతి, ఏప్రిల్ 14న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆకారంతో ఘనంగా నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు, ఈ మేరకు మూడు విగ్రహాల వద్ద రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని కార్యక్రమాల నిర్వహణ కోసం గురువారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు వినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, జిల్లా కో,కన్వీనర్ ఆకునూరి బాల అంకుస్, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సమ్మయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ ఎక్కిరాల రమేష్,,సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏ ఎల్ పి పిట్ సెక్రటరీ మహంకాళి శంకర్ దయాల్ శర్మ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రజాకర్లను గడగడలాడించిన వీరుడు దొడ్డి కొమురయ్య యాదవ్

**-ఎల్లారెడ్డిపేట వీర్నపల్లి మండలాల గొల్ల కురుమ యాదవ సంఘం అధ్యక్షులు మెండే శ్రీనివాస్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మటి నరసయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 03 :** ఎల్లారెడ్డిపేట మండల యాదవ సంఘం , ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం దొడ్డి కొమురయ్య యాదవ్ జయంతి వేడుకలు ఎల్లారెడ్డిపేట యాదవ సంఘం భవనంలో యాదవ సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరు వేరువేరుగా ఘనంగా జయంతి వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా గొల్ల కురుమ యాదవ సంఘం అధ్యక్షులు మేండే శ్రీనివాస్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య లు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం భూ రైతన్న సాయిధ పోరాటాన్ని కొనసాగించి రజాకాలలో గడగడలాడించిన తెలంగాణ నుండి దుండగల నుంచి విముక్తి కల్పించిన మహనీయుడు దొడ్డి కొమురయ్య ఆయన స్వేచ్ఛ కోసం సమానత్వం కోసం ఎన్నో పోరాటాలు చేసి స్వేచ్ఛ స్వతంతాన్ని సంపాదించిన గొప్ప పులిబిడ్డ దొడ్డి కొమురయ్య ఆయన చేసిన పోరాటం వలన ఈరోజు రైతంగం భూమి మీద హక్కులు గాని పంట మీద హక్కులు గాని పశువుల మీద హక్కులు గాని నీటిమీద హక్కులు గాని కల్పించిన గొప్ప నాయకుడు దొడ్డి కొమురయ్య యాదవ్ ఆయన యొక్క ఆశయాలను మనమందరం అనుసరించిన వలసిన అవసరం ఉంది నేటి యువతకు ఆయన ఒక మార్గదర్శకం ఆయన చేసిన పోరాట ఫలితం ఈనాడు తెలంగాణ ప్రజలందరూ స్వేచ్ఛ స్వతంత్రంగా ఉండడం జరిగింది. ఆయన యొక్క పోరాటం తెలంగాణ ఉద్యమానికి కూడా ఎంతో దోహద పడ్డారన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధికార ప్రతినిధి బండారు బాల్రెడ్డి , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాట రామ్ రెడ్డి నాయకులు చెట్పల్లి బాలయ్య మేడిపల్లి రవీందర్ సూడిద రాజేందర్నాయకులు చెన్ని బాబు గంట బుచ్చగౌడ్ మల్లారెడ్డి గంగయ్య రాజునాయక్ సతీష్ రవి రాజయ్య మూర్తి వెంకటేష్ ఎల్లయ్య శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భాగస్వామ్య గ్రామీణ అంచనా

# కార్యక్రమం పై ప్రజలకు అవగాహన

**-ఎస్ ఆర్ యూనివర్సిటీ విద్యార్థులు**




**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 03 :** వీణవంక మండల కేంద్రంలో ఎస్ ఆర్ యూనివర్సిటీ స్కూల్ అగ్రికల్చర్ ఉదయభాను వాణి ఊర్మిళాదేవి,మాట్లాడుతూ..పార్టీసిపేటరీ రూరల్ అప్రైజల్ (పీఆర్ఎ)అనేది ఒక అంచనా.అభ్యాస విధానం ఇది వారి పరిస్థితిని మార్చడానికి వారి స్వంత జీవన పరిస్థితులు,సమస్యలు, సామర్థ్యాలను విశ్లేషించడంలో చురుకైన పాత్రను స్వీకరించడానికి స్థానిక ప్రజలను శక్తివంతం చేయడంపై దృష్టి పెడుతుందనీ పేర్కొన్నారు. సమిష్టి చర్య ద్వారా మార్పులు సాధించబడాలి. సంబంధిత కార్యకలాపాలను అమలు చేయడానికి స్థానిక సంఘాలు బాధ్యతలు స్వీకరించడానికి ఆహ్వానించబడ తాయి.పిఆర్ ఏ యొక్క ప్రాథమిక ఉపయోగం సేదా రూపకల్పన, వాటాదారులకు జవాబుదారీతనం న్యాయవాద, అభ్యాస కార్యకలాపాల కోసం, ప్రాథమికంగా వికేంద్రీకరణ సాధికారత సూత్రాలను కలిగి ఉంటుంది అని అన్నారు.ఈ సందర్భంగా విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ మహేష్ మాట్లాడుతూ.. పి ఆర్ ఏ అనేది ప్రభుత్వ సంస్థలు, అభివృద్ధి సంస్థలచే సాంప్రదాయకంగా తీసుకున్న ప్రణాళిక నిర్ణయాధికారం. యొక్క పాత్రను లక్ష్య సమూహం బదిలీ చేసే ఒక వ్యాయామంగా పరిగణించబడుతుంది.ఇది కార్యకలాపాలు 3-5 రోజుల వరకు వర్క్ షాప్ లో నిర్వహించబడతాయి. వర్క్ షాప్ యొక్క ప్రణాళిక, సాధనాలను సులభతరం చేయడం అనేది,కమ్యూనిటీ ఇన్సైడర్లు బయటి వ్యక్తులు యొక్క మల్టీడిసిప్లినరీ టీమ్లో జరుగుతుంది. ఇది సాధారణంగా లింగ సమతుల్యతతో ఉంటుందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ భానుచందర్ , ఎస్.ఆర్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు ఉదయభాను , వాణి, అక్షిత భువిదీప , ఉర్మిలదేవి, లక్ష్మి ప్రసన్న, శ్రావణి రాథోడ్ , అమూల్య, విష్ణు యంగ్ ప్రొఫెషనల్ కేవీకే , శ్రీకాంత్ , రైతులు , సుగుణమ్మ, రవీందర్, ఓదేలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అన్నదాన కార్యక్రమం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 3 :** సమాజ సేవకు నిలువుటద్దం హెడ్ కానిస్టేబుల్ బొజ్జ సురేందర్ దంపతులు రిటైర్డ్ ఏ ఆర్ ఏ ఎస్ ఐ పులిగంటి సూర్యనారాయణ రెడ్డి నిలుస్తున్నారు.సమాజ సేవకు నిలవడం గోదావరిఖని ఒకటో పట్టణ హెడ్ కానిస్టేబుల్ బొజ్జ సురేందర్ దంపతులు సరోజ సురేందర్ కుటుంబ సభ్యులు అరుణ్ కుమార్ బొజ్జ అరుణ్ కుమార్ కావ్య శ్రీ విక్రములు అనే ఏఆర్ ఏఆర్ రిటైర్డ్ ఏఎస్ఐ పులిగంటి సూర్యనారాయణ రెడ్డి అలియాస్ సూరన్న అన్నారు, గురువారం బొజ్జ సురేందర్ అత్త స్వర్గీయ రంగు మనెమ్మ సంవత్సరకాన్ని పురస్కరించుకొని విట్టల్ నగర్ లోని అమ్మ పరివార్ అనాధ పిల్లల ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు వృద్ధులకు వికలాంగులకు రోడ్డు మీద ఉన్న అభాగ్యులకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పులిగంటి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవగా భావించి బొజ్జ సురేందర్ కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించడం అభినందనీయం అన్నారు ప్రస్తుత సమాజంలో ఆడంబరాలకు పెద్దపీట వేస్తున్న ప్రస్తుత తనంలో సైతం సమాజసేవను కాంక్షించే ఒకవైపు రక్షకభటునిగా మరోవైపు సమాజ సేవకునిగా బొజ్జ సురేందర్ నిలుస్తున్నారని సురేందర్ ఆదర్శానికి వారి కుటుంబ సభ్యులు సైతం తోడుగా నిలవడం అభినందనీయం అన్నారు పుట్టినరోజులు పుట్టినరోజులు పెళ్లిరోజు పెళ్లిరోజులు ఇతరత్రా అనేక కార్యక్రమాలను ఆడంబరంగా జరుపుకుంటున్న నేటి సమాజంలో సురేందర్ లాంటి సమాజ సేవకులు ఆదర్శనీయమని పులిగంటి సూర్యనారాయణ రెడ్డి కొనియాడారు ఆయనను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వారి కుటుంబ సభ్యులను పూర్తిగా తీసుకొని సమాజసేవకు నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు దాట్ల జేమ్స్ రెడ్డి వెల్ది నరసింహ చారి అలియాస్ వి ఎన్ చారి మెట్టుపల్లి మొగిలి పెనుగొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రెండు రోజుల శిక్షనా కార్యక్రమాలు

**-డి.ఆర్.డి.ఓ బి శేషాద్రి**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 03 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పద్మనాయక కళ్యాణ మండపం నందు రబీ 2024-25 సీజన్ కి సంబందించి వరి ధాన్యం (191) కొనుగోలు కేంద్రాలకి గాను రెండు రోజులు అనగా తేది:03.04.2025 & 04.04.2025 రోజులు కొనుగోలు కేంద్రాల నిర్వహణ పై శిక్షనా కార్యక్రమం నిర్వహించబడుతుందని .డి.ఆర్.డి.ఓ బి శేషాద్రి తెలిపారు.గురువారం తేది: 03.04.2025 రోజున ఎల్లారెడ్డి పేట, ముస్తాబాద్, రుంద్రంగి, కోనరావు పేట, చందుర్తి గంభీరావు పేట మండలాల ఏపిఎం లకు, సెంటర్ ఇంచార్జీలకు, బుక్ కీపర్లకు కమిటీ సభ్యులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి విచ్చేసిన బి.శేషాద్రి, డి.ఆర్.డి.ఓ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, పాడి క్లీనర్ ద్వారా పట్టిన ధాన్యాన్ని సంబందిత ఏ.ఇ.ఓ సర్టిపై చేసి ధాన్యమును సన్న రకం దొడ్డు రకం వేరు వేరుగా మాత్రమే కొనుగోలు చేయాలని, అలాట్ చేసిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని పంపించాలని , గ్రేడ్ ఏ - 2320, కామన్ గ్రేడ్ కి - 2300 మద్దతు ధర సన్న రకం వడ్ల కి రూ.500/- లు బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు, కొనుగోలు కేంద్రములో ఎటువంటి సమస్యలు రాకుండా, సజావుగా జరిగే విధముగా చూసుకోవాలని, షిఫ్ట్ చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ లో సవరించిన విధానం ఆధారంగా ఈవైఈఆర్ఐ ఎస్ రైతు వారీగా నమోదు చేయాలని, త్రాగునీరు నీడ సౌకర్యం ఉండే విధముగా చూడాలని తెలిపారు. ఇట్టి శిక్షణా కార్యక్రమానికి శ్రీ.జి.శ్రీనివాస్ - అదనపు డి.ఆర్.డి.ఓ, ఏం.సుధారాణి-డి.పి.యం ఏం.శ్రీనివాస్ - డి.పి.యం(ఇంచార్జీ) , జిల్లా సమాఖ్య ఓబి,సివిల్ సప్లయి కార్యాలయం సిబ్బంది రాజశేఖర్ , సంబందిత ఏ.పి.యంలు, సెంటర్ ఇంచార్జీలు జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 03 :** జాతీయస్థాయిలో నిర్వహించినటువంటి ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షలలో (ఐ.ఎన్.టీ.ఎస్.ఓ) ఎల్లారె డ్డిపేట మండల కేంద్రంలోని స్థానిక శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి తెలిపారు. పాఠశాల చెందిన 284 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 198 మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో బహుమతి పొందారు.వీరిలో తొమ్మిదో తరగతి విద్యార్థిని దుంపేటి లాస్య గ్రాండ్ ప్రైస్, గోల్డ్ మెడల్ ,మెరిట్ సర్టిఫికెట్ గెలుచుకుంది .కాదా మూడో స్థానంలో రంగని సృజన్ కుమార్ నాలుగో స్థానంలో బినివేని సాయి హర్షిత్ ఐదవ స్థానంలో యాసరవేణి మనస్విని గోల్డ్ మెడల్ తోపాటు మెరిట్ సర్టిఫికెట్ గెలుచుకున్నారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో చదువు తోపాటు వివిధ రకాల కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నిర్వహించడం జరుగుతుందని దీని ద్వారా విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికితీయడం జరుగుతుందన్నారు .అంతే కాకుండా పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి విద్యార్థులను పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య ఏ.జీ.ఎం సతీష్ రెడ్డి కోఆర్డినేటర్ రాంబాబు అభినందించారు ఈ కార్యక్రమంలో సి-బ్యాచ్ ఇంచార్జి మహేష్ .ఐ.ఎన్.టి.ఎస్.ఓ ఇంచార్జిలు పూర్ణచందర్ ,భవాని ఇంచార్జిలు దివ్య ,పూర్ణిమ, ఎ.వో శేఖర్ , పి.ఈ.టీ బాపు రెడ్డి ప్రశాంత్ కల్పలత,రాజు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రేకుర్తి,విద్యానగర్‌లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**-ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 3 :** జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి మెయిన్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమై 17,18,19,20,39 డివిజన్ల మీదుగా కొనసాగించి విద్యానగర్ వాటర్ ట్యాంక్ వద్ద ముగిసింది.ఈ సందర్భంగా పాదయాత్రను ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గాంధీ మహాత్ముడి ప్రాధాన్యత తగ్గించే విధంగా బిజెపి ప్రవర్తిస్తుందని అదే విధంగా పార్లమెంట్ లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరచే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు పన్నుతున్న వారికి వ్యతిరేకంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజల్లోకి పాదయాత్ర ద్వారా వెళ్తున్నామని అన్నారు.ఈ పాదయాత్రలో కరీంనగర్ నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,st సెల్ శ్రవణ్ నాయక్, sc సెల్ కొరివి అరుణ్ కుమార్,బాలబాద్రి శంకర్, జక్కుల మల్లేశం, బోనాల శ్రీనివాస్, ఎండీ చాంద్,బబ్లు వర్మ, నర్స గౌడ్, వరాల నర్సయ్య,అస్తపురం రమేష్, గన్ను మహేందర్ రెడ్డి,అస్తపురం తిరుమల, వెన్నం రజిత రెడ్డి, జూపాక సుదర్శన్,కాంపెల్లి కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరగా విగ్రహాల ఆవిష్కరించేందుకు కృషి

**-ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 03 :** తిమ్మాపూర్ మండల కేంద్రంలో నెలకోల్పిన మహనీయుల విగ్రహాలను త్వరగా ఆవిష్కరించేలా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు . తేదీ: 03-04-2025 న కరీంనగర్ జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నడానికి వచ్చిన సందర్భంగా తిమ్మాపూర్ పోలిటికల్ జేఏసీ కన్వీనర్లు వంతడుపుల సంపత్, మాతంగి శంకర్,దుండ్ర రాజయ్య, ఎలుక ఆంజనేయులు, కనకం రాములు, మేడి అంజయ్య తదితరులు కలిసి మహనీయుల విగ్రహాలను త్వరగా ఆవిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గార్లు డిల్లీలో ఉన్నారని వాళ్ళు రాగానే మాట్లాడి ఆవిష్కరణ పనులు వేగవంతం చేస్తామని చెప్పారు.మహనీయుల విగ్రహాల ముసుగులు తొలగించి ఆవిష్కరించడానికి ప్రభుత్వాన్ని ఒప్పించానని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా సిపి గౌస్ అలం సహకరించాలని సూచించారు ఏ మహనీయుల విగ్రహాలు అయిన, నాయకుల విగ్రహాలు అయిన ప్రభుత్వ స్థలాల్లోనే ఉంటాయని గుర్తు చేశారు, తిమ్మాపూర్ మండల కేంద్రంలో నెలకోల్పిన మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కోసం నాయకులు అందరూ కలిసి జేఏసీ ఏర్పడి కృషి చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాతంగి శంకర్ దుండ్ర రాజయ్య, వంతడుపుల సంపత్ ఎలుక ఆంజనేయులు, కనకం రాములు, మేడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**చురకలు విలేకరి, ఎండపల్లి, ఏప్రిల్ 3 :** ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన కడమండి బక్కయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతునిభార్య సుమలత ఇద్దరు కూతుళ్లు సాత్విక, సాహితి పెద్ద దిక్కు కోల్పోవడంతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న మృతుని కుటుంబానికి స్నేహితులు రూ. 36,000 జమచేసి మృతుని చిన్న కూతురు సాహితి పేరు మీద బ్యాంకులో 35 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ బాండ్, వెయ్యి రూపాయలు ఖర్చులకు అందించారు. ఈ కార్యక్రమంలో బిదారి మొండయ్య, అమరపల్లి నారాయణ, నడిగట్టు అంజయ్య, బొడ్డు రాజేశం, కోసన ప్రభాకర్, బుద్ధి రమేష్, దానిశెట్టి కిషన్,శంకర్,పెసరిస్వామి,కరిడే లచ్చయ్య, సత్యనారాయణరావు, ఎర్రయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ పరామర్శ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 3 :** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని దాసరిపల్లెకు చెందిన దాసరి పోచమ్మ, వయసు 75సంవత్సరాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది సుందరం ఫౌండేషన్ ఫౌండర్ మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ సభ్యుల ద్వారా 25 కేజీల బియ్యం అందజేసి వారిని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, ప్రసాద్ చెన్నోజు చంద్రశేఖర్ తో పాటు బోగె రమేష్, దాసరి శ్రీకాంత్, అనిల్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమ పూజలు

**-పాల్గొన్న మహిళ భక్తులు**



**చురకలు ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 03 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గత రెండు రోజులుగా పూజల లో భాగంగా గురువారం కుంకుమ పూజలు నిర్వహించగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మంగళహారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకుడు బుగ్గ వాసు శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు అర్చన, నిషా చూర్ణోత్సవం బలిహరణం, ఆవాహనం బలిహరణం, స్వామి వారి ఎదుర్కొల్లు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు, రేపు రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. అధిక సంఖ్యలో భక్తులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు రఘురామ శర్మ, నరహరి శర్మ, రవీందర్ శర్మ, రాము శర్మ, బుగ్గ శ్రీనివాస్ శర్మ, బుగ్గ ఆంజనేయులు శర్మ , ఆలయ కమిటీ సభ్యులు శివరామకృష్ణ భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## పైపులైనుకు మరమ్మతులు చేయించిన మాజీ కార్పొరేటర్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ,ఏప్రిల్ 3 :** రామగుండం కార్పొరేషన్ లోని 45వ డివిజన్లో పాత పైప్లైన్ లకు మరమ్మతులను మాజీ కార్పొరేటర్ కొమ్ము వేణు గురువారం మరమ్మతులు చేయించారు.ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు 45వ డివిజన్ తిలక్ నగర్ డౌన్ మసీద్ లైన్ సింగరేణి క్వార్టర్స్ (సింగరేణి కార్మిక నివాసాల) ప్రధాననాల కొత్త పైప్ లైన్ పనులను చేపట్టిన యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించారు. జరిగిన కార్యక్రమంలో స్థానిక 45వ డివిజన్ టౌన్ లోని మజీద్ లైన్ సింగరేణి క్వార్టర్స్ లో దశాబ్ద కాలం నాటి పైప్ లైన్ డ్యామేజ్ అలక్కడ మట్టి పేరుకుపోయి నీళ్ల ప్రవాహం లేక దుర్గంధం రావడంతో ప్రజల ఇబ్బందుల దృష్ట్యా వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కి మరియు సింగరేణి అధికారులకు తెలియజేసిన వెంటనే స్పందించి వాటి స్థానంలో కొత్త పైపులు ఏర్పాటు చేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి సింగరేణి యాజమాన్యం మరియు అధికారులకు డివిజన్ కార్మిక కుటుంబాల మరియుడివిజన్ అధ్యక్షుడు గులాం ముస్తఫా ఎర్రోజు శ్యామ్ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### నేరాలను నియంత్రణ, పరిశోధనలో

# సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 3 :** సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నెలవారి క్రైమ్ మీటింగ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత నెలలో జరిగిన నేరాలపై చర్చించి పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. నేర నియంత్రణలో బాగంగా సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీ లో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతపై అవగాహన సమావేశాలు నిర్వహించాలన్నారు. దొంగతనాలు జరగకుండా రాత్రి పూట గస్తి బీట్‌లు, పెట్రోలింగ్ నిర్వహించాలని, జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి రవాణా ను పకడ్బందీగా నియంత్రించాలన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.హనుమాన్ జయంతి ఉత్సవాలు, శ్రీరామనవమి ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు.గత నెలలో జరిగిన మహాశివరాత్రి, ధర్మపురి బ్రహ్మోత్సవాలు, పెద్దపూర్ జాతర, రంజాన్ పండగలకు సంబంధించిన వేడుకలు జిల్లాలో ప్రశాంతంగా జరగడానికి పోలీసు అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమని అన్నారు ఇది స్ఫూర్తితో రానున్న రోజుల్లో జరిగే శ్రీరామనవమి, హనుమాన్ జయంతి ఉత్సవాలు వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. అనంతరం పోలీసు వాహనాలను ఇన్స్పెక్షన్ చేస్తూ, యస్.హెచ్.ఓ వెహికిల్ నుండి బ్ల్యూకోర్ట్ బైక్స్ వరకు ప్రతి వెహికిల్ పూర్తి స్థాయిలో కండిషన్ లో ఉండాలని, యస్.హెచ్.ఓ. లకు సూచించారు. వెహికిల్ నియమించబడిన డ్రైవర్స్ వెహికిల్ క్లీన్ గా ఉండేలా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు, డిఎస్పి లు రఘు చంధర్, రాముల, రంగా రెడ్డి, మరియు డీసీఆర్బీ, ఎస్బి,సీసీఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సిఐలు, ఎస్ఐ లు పాల్గొన్నారు.



### పేదల లబ్ది కోసమే

# సన్న బియ్యం పంపిణీ

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 3 :** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు సన్న బియ్యం పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు గురువారం కొడిమ్యాల మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, గత 10 సంవత్సరాలలో లేని అభివృద్ధి పనులు ఏడాది కాలంలో చేపట్టామని, ప్రజల ఆశీర్వాదాలు ఉంటే రాబోవు 4 సంవత్సరాలలో మరింత అభివృద్ధి సాధిస్తామని, సాగు నీరు ఇబ్బంది కాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజా సంక్షేమం కోసం ఎలాంటి షరతులు లేకుండా ప్రజా క్షేత్రంలో పనిచేస్తున్నామని తెలిపారు. అనంతరం కొండాపూర్ గ్రామానికి చెందిన గుండు గతంలో పెద్దపులి దాడిలో గాయపడి చనిపోయిన ఆవు యజమాని అయినా గుండు బాబు కి అటవీ శాఖ తరపున రూ.35,000 నష్టపరిహారం చెక్కు అందజేశారు. కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ రూ.30,03,480 విలువగల 30 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, నాయకులు గుడి మల్లికార్జున్ రెడ్డి, పిడుగు ప్రభాకర్ రెడ్డి, రాజానర్సింగారావు,ముత్యం శంకర్, గాజుల అజయ్,గోల్కొండ రాజు, గాజుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతోఉద్యమ కారుడు గడ్డి నర్సయ్య మృతి

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 03 :** తెలంగాణ మలి దశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న తెలంగాణ ఉద్యమ కారుడు ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన పెయింటర్ గడ్డి నర్సయ్య అనారోగ్యానికి గురై హాస్పిటల్లో చికిత్సు పొందుతూ గురువారం మృతి చెందారు. మంగళవారం రోజున ఆకస్మాత్తుగా అనారోగ్యానికి గురయిన గడ్డి నర్సయ్యను కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డిపేటలోని ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించి వైద్య చికిత్సు చేయిస్తుండగా నర్సయ్య కిడ్నీ తో పాటు పలు ఆర్గాన్స్ పా డయినట్లు గుర్తించి ఆయనకు వైద్యులు చికిత్స చేసినా ఫలితం లేకుండా పోయింది.ఆసుపత్రిలో చికిత్సపొందుతూ నర్సయ్య మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు ,బందు మిత్రులు తీవ్రంగా రోదించారు.తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని నిరుపేదగా జీవిస్తూ పెయింటిన్ పనులు చేసుకుంటూ జీవిస్తున్న నర్సయ్య ఆకస్మిక మృతి కుటుంబానికి తీరని లోటుగా మారింది.తెలంగాణ ఉద్యమ కారుడు గడ్డి నర్సయ్య కుటుంబాన్ని బి ఆర్ ఎస్ పార్టీ,ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది.

# ఆటో స్టార్టర్లు తొలగించుకొని నీరు, విద్యుత్ వృథా అరికట్టాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 3:** వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్న దృష్ట్యా, భూగర్భ జలమట్టాలు శీఘ్రంగా పడిపోతున్నాయని, విద్యుత్ వాడకం అనూహ్యంగా పెరుగుతున్నదని, రైతులు నీటిని పంటలకు అవసరం ఉన్నంత మేరకే వాడుకోవాలని, ఆటో స్టార్టర్లతో వృథా చేయరాదని మెట్ పల్లి ఏడీఈ మనోహర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ మరో రెండు వారాల్లో వరి పంట కోతదశకు చేరుకోనుందని, ఎవరైనా రైతులు ఆటో స్టార్టర్లను వినియోగించి అవసరానికి మించి నీటిని తోడడం వలన నీరు వృధాగా కాలువల్లో, వాగుల్లో పడిపోవడం వల్ల అనవసరంగా నీటితో పాటు విద్యుత్ కూడా వృధా అవుతుందని, దానివల్ల భూగర్భ జలమట్టాలు కూడా అడుగంటి పోయే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రక్రియతో అవసరం ఉన్న రైతులకు నీరు అందకుండా పోతుందని, వారి పంటల పట్ల కూడా సామాజిక బాధ్యత వహించాలని రైతులకు మనవి చేశారు.ఏ ఒక్కరూ కూడా ఆటో స్టార్టర్ వినియోగించవద్దని విజ్ఞప్తి చేశారు. మెట్ పల్లి, మల్లాపూర్ సబ్ డివిజన్ పరిధిలో సుమారు 32 వేల వ్యవసాయ విద్యుత్ పంపుసెట్లు నడుస్తున్నాయని వాటికి నిరంతర ఉచిత విద్యుత్తు ప్రతిరోజు 11.22 లక్షల యూనిట్లు సరఫరా జరుగుతుందని తెలిపారు.28 సబ్ స్టేషన్లు, 122 11కెవి ఫీడర్లు, 5 వేల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ ల ద్వారా నాణ్యమైన విద్యుత్ అందించుట కొరకు సిబ్బంది ఎల్లవేళలా వినియోగదారులకు అందుబాటులో ఉండి కృషి చేస్తున్నారని, ఏదైనా సరఫరాలో లోపం తలెత్తితే 1912 కు కాల్ చేయాలని సూచించారు. రైతులు పంటలు పూర్తిస్థాయిలో చేతికి అందేంతవరకు అప్రమత్తంగా ఉండాలని నీటిని, విద్యుత్ ను వృధా చేయకుండా పొదుపుగా వాడుకొని సహకరించాలని, భవిష్యత్ తరాలకు ప్రకృతి వనరులు అందేలా చూడాలని కోరారు.

# ఆమె కళ్ళు.. ఇద్దరికీ చూపు...!



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 3 :** గోదావరిఖనిలో చుక్క సత్తమ్మ (65) అనే మహిళ గుండెపోటుతో బుధవారం రాత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందింది. విషాదంలో కూడా మరో ఇద్దరు అందులకు చూపును ప్రసాదించడానికి, సత్తమ్మ నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసి పలువురికి స్ఫూర్తిగా నిలిచారు. స్థానిక మారుతి నగర్ లో ఎఫ్సీఐ రిటైర్డ్ ఉద్యోగి చుక్క రాజేశ్వరరావు, సత్తమ్మ దంపతులు నివాసమంటున్నారు. బుధవారం రాత్రి సత్తమ్మ అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో హుటాహుటిన స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆసుపత్రిలోనే బుధవారం రాత్రి మృతి చెందింది. గురువారం ఆమె నేత్రాలను దానం చేయడానికి భర్త రాజేశ్వరరావు, కూతుళ్లు అల్లుళ్లు పద్మ - రవికుమార్, ప్రణీత - కృష్ణాకర్, కుమారుడు కోడలు ప్రశాంత్ - సుష్మ ముందుకు వచ్చారు. దీంతో సత్తమ్మ నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకు సీనియర్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాద్కు తరలించారు. కుటుంబ పెద్ద మరణించిన విషాదంలో కూడా కుటుంబ సభ్యులు నేత్రాలను దానం చేసి గొప్ప మనసును చాటుకున్నారని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి .శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి బీస్మాచారి, ప్రచార కార్యదర్శి కె.ఎస్.వాసు, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్ తదితరులు అభినందించారు.